క్లుప్తంగా

'రేబిస్' మరణాలను అరికట్టడమే లక్ష్యం

చాగలమర్రి: రేబీస్ వ్యాధి మరణాలను అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ఏడీ వరప్రసాద్ పేర్కొన్నారు. చాగలమర్రిలోని ప్రాంతీయ పశువైద్యశాలలో శనివారం నిర్వహించిన ప్రపంచ రేబీస్ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. పశువైద్య సిబ్బంది కోటయ్య, శంకరమ్మ పాల్గొన్నారు.

మహిళలకు చెక్కుల పంపిణీ

నంద్యాల(రూరల్): పట్టణంలోని శిల్పా సేవా సమితిలో 200 మంది మహిళలకు దాదాపు రూ.30 లక్షల రుణాలను శనివారం బ్యాంక్ చైర్‌పర్సన్ నాగినిరెడ్డి పంపిణీ చేశారు. పేద మహిళలకు తాము అండగా ఉంటామని ఆమె చెప్పారు. సంఘం డైరెక్టర్ పూర్ణిమ మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ ,సహదేవుడు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా సావిత్రి

దొర్నిపాడు: మండల ఎంపీడీఓగా సావిత్రిని నియమిస్తూ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారిచేసినట్లు కార్యలయ వర్గాలు తెలిపాయి. ఈమె తుగ్గలి మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వస్తున్నారు. అలాగే ఈఓపీఆర్డీగా పత్తికొండ నుంచి సులోచన బదిలీపై రానున్నారు. ఈమె గతంలో దొర్నిపాడులోని డబ్ల్యూ కొత్తపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు.

రీసర్వే డీటీగా శ్రీనివాసరెడ్డి

దొర్నిపాడు: స్థానిక తహసీల్దార్ కార్యలయంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా శ్రీనివాసరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన చాగలమర్రి మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. అనంతరం డీటీ తహసీల్దార్ సుభద్రను మర్యాద పూర్వకంగా కలిశారు.

● జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఏపీఓగా గంగన్న శనివారు విధుల్లో చేరారు. ఈయన కొనిమిగుండ్ల మండలం నుంచి డిప్యూటేషన్‌పై ఇక్కడికి వచ్చారు. అనంతరం ఆయన ఎంపీడీఓ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిశారు.

నంద్యాల మున్సిపల్ ఇంజినీర్‌గా గుర్రప్ప యాదవ్

నంద్యాల(రూరల్): నంద్యాల మున్సిపల్ ఇంజినీర్‌గా గుర్రప్ప యాదవ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. నంద్యాల ఎంఈగా పనిచేస్తున్న రమణమూర్తి కడపకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో గుంతకల్లు మున్సిపల్ ఎంఈగా పనిచేస్తున్న గుర్రప్ప యాదవ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. అలాగే మున్సిపాలిటీ వాటర్ వర్క్స్ డీఈఈగా నాగభూషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నంద్యాలలో పనిచేస్తున్న డీఈఈ శ్రీనివాస రెడ్డి కర్నూలు మున్సిపాల్ కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. మున్సిపల్ హెల్త్ విభాగం శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా మురళీధర్ విధుల్లో చేరారు. ప్రస్తుతం ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. పులివెందులలో పనిచేస్తున్న మురళీధర్‌ను ఉన్నతాధికారులు ఇక్కడికి బదిలీపై కేటాయించారు.

క్రీడల అభివృద్ధికి నిధులు మంజూరు

చాగలమర్రి: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి పీఎంశ్రీ పథకం క్రింద నిధులను మంజూరు చేసిందని జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ డీఈ నాగభూషణంరెడ్డి తెలిపారు. ఆయన శనివారం చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలికల ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో బ్యాడ్మింటన్ కోర్టుకు కొలతలు నిర్వహించి మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం క్రింద జిల్లాలో 28 పాఠశాలలు ఎంపిక అయ్యాయన్నారు. ఒక్కో పాఠశాలకు రూ.5 లక్షల చొప్పున మంజూరైందని చెప్పారు.

3 నుంచి శరన్నవరాత్రులు

దొర్నిపాడు: మండలకేంద్రంలో అక్టోబర్ 3నుంచి కన్యకాపరమేశ్వరీదేవి దసరా శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రామసుబ్బయ్య తెలిపారు. 3న రాజరాజేశ్వరిదేవి, 4న అన్నపూర్ణాదేవి, 5న శ్రీగాయత్రీదేవి, 6న బాలత్రిపురసుందరీదేవి,7న శ్రీలలితాదేవి, 8న మహాలక్ష్మీదేవి, 9న సరస్వతీదేవి 10న మహిషాసురమర్ధినిదేవి, 11న దుర్గాదేవి, 12న విజయలక్ష్మీదేవిగా అమ్మవారు దర్శనం ఇస్తారన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

రుద్రవరం: నక్కలదిన్నెలో 12 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వరప్రసాదు తెలిపారు. రామయ్య గేదెల షెడ్డు పక్కన జూదం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఏఎస్ఐ భూపాల్‌రెడ్డి, సిబ్బందితో దాడి చేశారన్నారు. 12 మంది పట్టుబడగా మందలూరుకు చెందిన ఓ వ్యక్తి పరారయ్యాడని , ఏడు సెల్ ఫోన్లు, రూ.40వేల ఓ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

3.5 కేజీల బంగారం చోరీ

బొమ్మలసత్రం: సత్తెనపల్లికి చెందిన ఇద్దరు బంగారు వ్యాపారుల నుంచి 3.5 కేజీల బంగారం గుర్తుతెలియని దొంగలు అపహరించారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. సత్తెనపల్లిలో బంగారు వ్యాపారం చేసే రంగారావు, సతీష్‌కుమార్ 3.5 కేజీల బంగారాన్ని విక్రయించేందుకు బళ్లారికి శుక్రవారం వెళ్లారు. అక్కడ సరైన ధర లభించకపోవడంతో అదే రోజు రాత్రి ఇద్దరూ బంగారు ఆభరణాలతో హుబ్లీ-విజయవాడ రైలులో తిరుగు ప్రయాణమయ్యారు. తెల్లవారుజామున 4గంటలకు దొనకొండ వద్ద బంగారం ఉండే బ్యాగ్ కనిపించకపోవటంతో నంద్యాల, నరసరావుపేట పోలీసులకు సమాచారమిచ్చారు. ఈ విషయంపై నంద్యాల రైల్వే ఎస్ఐ జలీల్‌ను వివరణ కోరగా.. దొనకొండ వద్ద బ్యాగు కనిపించకుండా పోయినందున అది నరసారావుపేట పోలీసుస్టేషన్ పరిధిలోకి వస్తుందని చెప్పారు.

1న యాగంటి టూరిస్ట్ హోటల్ లీజుకు వేలం

నంద్యాల(రూరల్): నంద్యాల జిల్లా పర్యాటక శాఖ ఆధీనంలోని యాగంటి క్షేత్రం వద్దనున్న టూరిస్ట్ హోటల్ లీజుకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి సత్యనారాయణరావు శనివారం తెలిపారు. అక్టోబరు 1న కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులోని ఏపీ టూరిజం అథారిటీ కార్యాలయంలో బహిరంగ వేలం ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు సెల్ 7995087089, 8297092022 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

లడ్డూ ప్రసాదంపై అసత్య ప్రచారం హేయం

- అబద్ధాలతో తిరుమల విశిష్టతను అపవిత్రం చేస్తున్న బాబు
- ప్రభుత్వంపై వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికి కుట్ర రాజకీయాలు
- అహోబిలంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పూజలు


అహోబిలంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని ఆశీర్వదిస్తున్న వేద పండితులు


గుడిపాటిగడ్డ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కానాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆళ్లగడ్డ : సీఎం చంద్రబాబు నాయుడు తిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపై అసత్య ప్రచారాలు చేయడం హేయమని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఖండించారు. చంద్రబాబు నాయుడు తిరుమల లడ్డుపై చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ శనివారం మాజీ ఎమ్మెల్యే గంగుల ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంద రోజుల పాలనలో ప్రభుత్వంపై వస్తున్న ప్రజా వ్యతిరేకతను తనదైన మార్క్ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే తిరుమల ప్రసాదంపై సీఎం చంద్రబాబు పచ్చి అబద్దాలు చెడుతున్నారని ధ్వజమెత్తారు. అబద్దాలతో తిరుమల విశిష్టతను అపవిత్రం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు చేసిన తప్పును ప్రక్షాళన చేసేందుకు అహోబిలం లక్ష్మీనరసింహస్వామికి పూజలు నిర్వహించి తప్పుచేసిన వారిని మాత్రమే శిక్షించి ప్రజలను మంచిగా చూడాలని వేడుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్‌మెన్ గంధం రాఘవరెడ్డి, సింగం వెంకటేశ్వర్‌రెడ్డి, నాసారి వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు అసత్యప్రచారాలు మానుకోవాలి

నంద్యాల(అర్బన్)/(రూరల్)/(వ్యవసాయం): తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న దుష్ప్రచారాన్ని ఇకనైనా మానుకోవాలని నంద్యాల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు సూచించారు. ఈ మేరకు చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ పట్టణంలోని గుడిపాటిగడ్డలో వెలసిన వెంకటేశ్వర స్వామి, మండలంలోని కానాల, కొత్తపల్లె, మిటాన్ల గ్రామాల్లోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర బెస్త సంఘం మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ లడ్డూ ప్రసాదంపై రాజకీయ కుయుక్తులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. పార్టీ నాయకులు రామసుబ్బయ్య, శరత్, మేఘనాథ్‌రెడ్డి, ఉదయకుమార్ రెడ్డి, నాగన్న, రంగారావు, తిరుపతిరెడ్డి, కాశీం, రాజేష్‌రెడ్డి, నందిరెడ్డి, మణిమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు కష్టమోహన్, పున్నా రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పున్నా శేషయ్య, కిరణ్ కుమార్, చింత శ్రీనివాసులు, రామసుబ్బారెడ్డి, శివ నాగిరెడ్డి, దండే సుధాకర్, దండే శ్రీనివాసులు, రవి కుమార్ రెడ్డి, శంకర్ నాయక్, కుమ్మరి రాముడు, సన్నాల సాయిరాం రెడ్డి, బాలవెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, టివి రమణ, చింతకుంట్ల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

దొర్నిపాడు: మండల కేంద్రం దొర్నిపాడులోని మాధవస్వామి, సిద్దేశ్వరస్వామి, అంజనేయస్వామి, రామాలయం, అంకాలమ్మ, గంగమ్మ ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ శకుంతల, పార్టీ మండల ప్రెసిడెంట్ బత్తుల నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ మోహన్ నాయుడు, సొసైటీ మాజీ అధ్యక్షులు భూమా చెంచిరెడ్డి, డీలర్ శివుడు, వాల్మీకి సంఘం మండల కార్యదర్శి బాల ఉసేన్, నాయకులు లక్ష్మిరెడ్డి, మనోహర్‌రెడ్డి, బత్తుల రాజు, గోపాల్, శంకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ శివరామిరెడ్డి, వాసు, వెంకటసుబ్బనాయుడు, నర్సిరెడ్డి, పుల్లారెడ్డి, , బండారు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం : మండల పరిధిలోని కొండమాయపల్లె పంచాయతీ వెలగలపల్లె పాలి మేరలో వెలసిన లక్ష్మీ,గోదా సమేత వాసాపురం వేంకటేశ్వర స్వామి సన్నిధిన శనివారం మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి లడ్డూపై సీఎం చంద్రబాబు దుష్ప్రచారాన్ని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు పూజలు చేశారు. రుద్రవరం ఎంపీపీ బాలస్వామి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాదరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మదార్‌సాహెబ్, సుబ్బనర్సయ్య, బాలయ్య, జయరాముడు, హరినారాయణ, శ్రీకాంతరెడ్డి, నరసింహ్ముడు, దేవగుడిజాకీర్, బైరి బ్రహ్మం, నూకల క్రిష్ణమూర్తి,వెంకటన్న, టీపీ.నరసింహ్మరావు(బాబు), లింగం బ్రహ్మయ్య, కొల్లం పుల్లయ్య, రామనాథరెడ్డి, మాదవ, పుల్లయ్య పాల్గొన్నారు.

శిరివెళ్ల: మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ డ్డి పిలుపు మేరకు కోటపాడులో వైఎస్సార్‌సీపీ శ్రేణులు దేవాలయాల్లో పూజలు చేశారు. తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్న సీఎం బాబుతోపాటు కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని స్వామివారిని కోరినట్లు నాయకులు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కోశాధికారి వంకదార సుబ్బసత్యనారాయణశ్రేష్టి ఆధ్వర్యంలో కార్యకర్తలు గ్రామంలోని శ్రీ చెన్న కేశవస్వామి వీర భద్ర స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు దూదేకుల గుర్రప్ప, పుల్లయ్య, బోయ విజయ , వంకదార ఫణికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.




మాధవస్వామికి పూజలు చేస్తున్న వైఎస్సార్‌పీ నాయకులు, రుద్రవరం: వేంకటేశ్వర స్వామికి పూజలు చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కోటపాడు శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కార్యకర్తలు

పరిసరాల శుభ్రత పాటించాలి

చాగలమర్రి: ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని శెట్టివీడు గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆదినారాయణ సూచించారు. శనివారం మండలంలోని శెట్టివీడు, తోడేండ్లపల్లె, మద్దూరు గ్రామాలలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టివీడు గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని పున: ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు స్వర్ణ కుమార్, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మండల కో-ఆర్డినేటర్ రాజ్‌కుమార్, క్లాప్ మిత్రలు, షేడ్డు మిత్రలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ఉయ్యాలవాడ : మండలంలోని మాయలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పట్నం జేమ్స్ బ్యాడ్మింటన్ అండర్-14 విభాగంలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన నియోజకవర్గ పాఠశాల స్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ కనబరచారు. జేమ్స్‌ను శనివారం హెచ్ఎం షరీఫ్, వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవగౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్‌జీఎఫ్ నియోజకవర్గ క్రీడా ఎంపిక పోటీలు

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని నూనెపల్లె మున్సిపల్ హైస్కూల్‌లో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నంద్యాల నియోజకవర్గ క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రధానోపాధ్యాయుడు చలపతి ప్రారంభించారు. పోటీలకు నియోజకవర్గంలోని రెండు మండలాలకు చెందిన 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. నంద్యాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఏపీ రెడ్డి, మౌలాలిరెడ్డి,షేక్షావలిరెడ్డి, దండె నాగరాజు, షేక్ మున్నా, నిమ్మకాయల సుధాకర్ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

చాగలమర్రి: రోడ్డు ప్రమాదాల నివాణపై అవగాహన కల్పిస్తూ శనివారం చాగలమర్రిలో పోలీసులు, యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్దమకానం, రిక్వెస్ట్ స్టాప్, మల్లెవేముల సెంటర్, అడ్డువాగు, మేయిన్ బజార్ మీదుగా బైక్ ర్యాలీ సాగింది. రోడ్డు నిబంధనలను హెడ్ కానిస్టేబుల్ శంకర్ వివరించారు.

వీఆర్‌ఏ కుటుంబానికి ఆర్థిక సాయం

రుద్రవరం: మండల పరిధిలోని ఎర్రగుడిదిన్నెకు చెందిన వీఆర్ఏ తోకల రామచంద్రుడు(49) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. రుద్రవరం తహసీల్దార్ మల్లికార్జున ప్రసాదు, డిప్యూటీ తహసీల్దార్ రవీంద్ర ప్రసాదు రామచంద్రుడు మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.25వేలు అందజేశారు. అదేవిధంగా వీఆర్ఏల సంఘం నాయకులు జంబులయ్య, దానం తదితరులు రూ.5వేలు మృతుని కుటుంబ సభ్యులకు ఇచ్చారు.

ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థులతో దినేష్‌రెడ్డి

నంద్యాల(అర్బన్): స్థానిక ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ట్యాప్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఎండీ దినేష్‌రెడ్డి శనివారం తెలిపారు. దాదాపు 15 మంది విద్యార్థులు ట్యాప్ అకాడమీలో ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు. క్యాంపస్ సెలక్షన్ ప్రక్రియలో విద్యార్థుల టెక్నికల్, కమ్యూనికేషన్ నైపుణ్యాలను మూల్యాంకణం చేసి వారిని తగిన ఉద్యోగాలకు ఎంపిక చేశారాన్నారు.

అదనపు కోర్టులు ఏర్పాటు చేయండి

నంద్యాల(వ్యవసాయం): నంద్యాల కోర్టుల్లో జ్యూరిడిక్షన్ వాల్యూ పెరగడంతో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్టులో అనేక కేసులు పెండింగ్‌లో ఉండటం వల్ల కక్షిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావినూతల దుర్గాప్రసాద్ కోరారు. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి కర్నూలు డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మన్మదరావు, కర్నూలు జిల్లా జడ్జి కబర్ధికి నంద్యాల అడ్వకేట్ బార్ అసోసియేషన్ నాయకులు శనివారం కర్నూలు బార్ అసోసియేషన్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. బార్ అసోసియేషన్ నాయకులు భూపని వెంకటేశ్వర్లు, హుసేన్‌బాబు, మద్దిలేటిరెడ్డి, వెంకటరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.


హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన నంద్యాల బార్ అసోసియేషన్ నాయకులు

సమష్టి కృషితోనే నంద్యాల అభివృద్ధి


మాటాడుతున్న మాబున్నిసా

నంద్యాల(రూరల్): అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టి కృషితో పట్టణాభివృద్ధి సాధ్యమని నంద్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సాధరణ కౌన్సిల్ సమావేశం మాబున్నిసా అధ్యక్షతన నిర్వహించారు. కౌన్సిల్ దృష్టికి వచ్చిన రెండు అంశాలు మినహా అన్ని అంశాలు ఆమోదం పొందాయి. వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్‌లు కృష్ణామొహన్, కలాంలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆరోపించారు. అందులో భాగంగా పట్టణంలోని శ్రీనివాస సెంటర్‌లో కొన్ని సంవత్సరాలుగా ఉన్న పాలకొమ్మ చెట్టు ఎక్కడ..? మున్సిపల్ స్థలం ఎక్కడ అని.. వారు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై చైర్‌పర్సన్ సంబంధిత అధికారులను నిలదీయగా వారు సరైన సమాధానం చెప్పలేకపోయారు. ఆ స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు అందజేసిన తరువాతనే అక్కడ నిర్మాణాలు చేపట్టాలని, అంత వరకు ఎటువంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వైస్ చైర్మన్లు పాంషావలి, గంగిశెట్టి శ్రీధర్, కమిషనర్ నిరంజన్‌రెడ్డి, మున్సిపల్ అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి జాకీర్ హుసేన్

చాగలమర్రి: లబ్ధిదారులు గృహ నిర్మాణాలను 2025 మార్చి నాటికి పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుసేన్ తెలిపారు. స్థానిక కేజీబీవీ సమీపంలోని జగనన్న లేఔట్లలో శనివారం నిర్వహించిన మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 395 గృహాలు మంజూరు కాగా వాటిలో 48 పూర్తి కాగా, మరో 65 గృహాలు వివిధ దశలలో ఉన్నాయని, అక్టోబర్ 30 నాటికి పూర్తి చేయాలన్నారు. అలాగే 230 గృహాలు బెస్‌మేంట్ స్థాయిలో ఉన్నాయని, మారి 25వ తేదీలోపు పూర్తి చేయాలని, లేని పక్షంలో రుణాలు మంజూరు కావన్నారు. కార్యక్రమంలో ఎంపీడిఓ మహబూబ్‌దౌలా, ఈఓపీఆర్డీ తాహీర్ హుసేన్, పెద్దవంగలి సర్పంచ్ షరీఫ్, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏపీఎం నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల: గత ప్రభుత్వంలో మంజూరయిన ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని మండల స్పెషలాఫీసర్ జనార్ధన్‌రావు తెలిపారు. మండలంలో శనివారం మన ఇళ్లు-మన గౌరవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఇంకా 689 పక్కా గృహాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మార్చిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలన్నారు. కార్యక్రమంలో ఏంపీడీఓ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఏఈ నాగశేఖర్, సర్పంచ్ సాలమ్మ, మాజీ జెడ్పీటీసీ యామా గుర్రప్ప, మైనారిటీ నాయకుడు ఫిదా తదితరులు పాల్గొన్నారు.

గోస్పాడు: ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించిన లబ్ధిదారులందరూ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో నాగ అనసూయ తెలిపారు. మండలంలోని దీబగుంట్ల గ్రామంలో శనివారం మన ఇళ్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపీవో నాగజ్యోతి, హౌసింగ్ ఇన్‌చార్జి హరి పాల్గొన్నారు.

దొర్నిపాడు: ఇళ్ల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి గోవిందునాయక్ సూచించారు. శనివారం స్థానిక సచివాలయంలో మన ఇల్లు మనగౌరవం అనే కార్యక్రమంపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం: అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజు లబ్ధిదారులకు సూచించారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు శని వారం మన ఇళ్లు మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు.

ఉయ్యాలవాడ : గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేసేలా అవగాహన కల్పించాలని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ నరసింహరావు సూచించారు. శనివారం మండలంలోని 11 గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ ప్రత్యేకాధికారులు గహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకుందాం

నంద్యాల(న్యూటౌన్): స్వాతంత్ర్య సమర యోధుడు భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 117వ జయంతి నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ధనుంజయుడు , ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి మధు, పాములేటి, లోకేష్, రవి, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదాన్ని తరిమికొండదామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంఆర్ నాయక్ నాయక్ అన్నారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.


జాషువా, భగత్‌సింగ్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సాహితీ స్రవంతి సభ్యులు

నంద్యాల(వ్యవసాయం): స్థానిక పింగళి సూరన శాఖ గ్రంథాలయంలో నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా, భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సాహితీ స్రవంతి అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి , సరసకవి వైష్ణవ వెంకటరమణమూర్తి , కవులు నరేంద్ర, కొప్పుల ప్రసాద్, ఆచారి గ్రంథాలయాధికారి శ్రీధర్, మధు ,రామచంద్ర మూర్తి, కళా మురళీ, రమేష్, నరసింహులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

ఉయ్యాలవాడ : వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ సాగు సూచనలు చేయాలని ఏఓ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకుల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. సాగు చేసిన పంటలను క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ ఈశ్వరయ్య, ఏఈఓ రాణెమ్మలు పాల్గొన్నారు.

తప్పిన విద్యుత్ ప్రమాదం

దొర్నిపాడు: మండలంలోని చాకరాజువేముల గ్రామంలో శనివారం రాత్రి జరిగిన విద్యుత్ ప్రమాదంలో కొంతమంది తృటిలో తప్పించుకున్నారు. డబ్ల్యూ కొత్తపల్లె నుంచి చాకరాజువేముల మీదుగా దొర్నిపాడుకు వినుము పంటను కోసి వస్తున్న ఓ మిషన్‌కు విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో తీగలు తెగిపోగా వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజులు ఎగిరిపోవడంతో ప్రమాదం తప్పింది. మిషన్ డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి దూకేశారు.

మండల సర్వేయర్‌గా చిన్న మల్లయ్య

శిరివెళ్ల: మండల నూతన సర్వేయర్‌గా చిన్న మల్లయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సర్వేయర్‌గా విధులు నిర్వహించే స్వరూప ప్యాపిలీకి బదిలీ అవ్వగా ఆ స్థానంలో దొర్నిపాడు సర్వేయర్‌ను ఉన్నతాధికారులు నియమించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక


పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రుద్రవరం: ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ నెల 26న కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 రెజ్లింగ్ విభాగంలో పావన, నాగదినేష్, ఉమర్, ఫరూక్, సాయకుమార్, శశిధర్, కుమారి, ప్రవల్లిక, చింటు, మహేశ్వరి ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా అండర్-19 కబడ్డీలో స్నేహలత, అండర్ -14 షార్ట్‌పుట్ తాజ్‌బాబా ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని వివరించారు. విద్యార్థులతో పాటు పీడీ శ్రీనివాసులును శనివారం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.